ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -80 పేజీలు - 8 వెల - 03/- గురువారం 9 జులై 2026

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి



**ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు**

**అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు**

**బహ్రెయిన్, కువైట్‌లపై దాడులు**

**టెహ్రాన్,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది.హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు**మిగతా 2లో...**

# దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సోదాలు

**ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ తనిఖీలు**




**న్యూఢిల్లీ జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు బుధవారం భారీగా సోదాలు చేపట్టారు. ఐసీస్ , ఏక్యూఐఎస్ ఉగ్రవాద కార్యకలాపాల ప్రచారంపై సోదాలు చేశారు. భారత్‌లో హింసాత్మక జిహాద్ ద్వారా ఇస్లామిక్ స్టేట్ ఏర్పాటు కుట్రపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు 10 రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలోని మొత్తం 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.
**మిగతా 2లో...**

# ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

**దక్షణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన**

**హ్వాసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం**

**కుప్పంలో ఫుట్‌వేట్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే**



**అమరావతి,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
దక్షిణ కొరియా బుసాన్‌లో హ్వాసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీలో హ్వాసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్స్ట్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్‌అండ్‌డీ, **మిగతా 2లో...**

## హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు

# డైట్ ఛార్జీలు 10% పెంపు

**రూ.100 కోట్లతో హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులు**

**ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు, మెరుగైన వసతులకు సీఎం ఆదేశం**

**ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సూచన**

**పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని కంపెనీలకు సీఎం ఆదేశం**

**కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని సూచన**





**అమరావతి,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి అందించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ పెంపును వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలన్న ఆర్థిక శాఖ సూచనను సీఎం తిరస్కరించారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే పెంపు అమల్లోకి రావాలని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.**మిగతా 2లో...**

# ఉచిత పథకాలు ఎవరడిగారు?

**: తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం**



**హైదరాబాద్,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం **మిగతా 2లో...**



# పెట్టుబడులపై ఆసక్తి

**సిఎం రేవంత్‌రెడ్డి తో కెనడా బృందం భేటీ**

**హైదరాబాద్,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు.**మిగతా 2లో...**

# వైఎస్సార్ 77వ జయంతి..

**ఇడుపులపాయలో నివాళి అర్పించిన జగన్, విజయమ్మ**

**వైఎస్సార్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు**

**ఇడుపులపాయలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జగన్, విజయమ్మ, భారతి**

**హాజరైన వైసీపీ నేతలు, అభిమానులు**



**ఇడుపులపాయ,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైసీపీ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని**మిగతా 2లో...**

# హస్తకళాకారులకు ఉచిత వైద్యశిబిరం

**నరసాపురం,శ్రీకాళహస్తిలలో పరీక్షలు**

**డిప్యూటి సిఎం ఇచ్చిన హామీలో కదిలిన అధికారులు**

**అమరావతి,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
హస్తకళాకారులకు ఇచ్చిన మాటను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. డిప్యూటీ సీఎం చొరవతో నరసాపురం, శ్రీకాళహస్తిలో హస్తకళాకారులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇచ్చిన మాటను 24 గంటల్లోగా ఉప ముఖ్యమంత్రి అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఏపీ హస్తకళా మహోత్సవంలో హస్తకళాకారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఆయన మాట ఇచ్చిన విషయం తెలిసిందే.**మిగతా 2లో...**



# ఎస్సీలను పావులుగా వాడుకుంటున్నారు

**రాజకీయ నేతల తీరుపై మండిపడ్డ మాధవ్**



2లో.

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

**మొదటిపేజీ తరువాయి**

చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷-గ్గ్÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది.ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్‌జీసీ స్పందిస్తూ.. తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా.. టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు.ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో.. కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్ముజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక్ ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్ముజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

# ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

**మొదటిపేజీ తరువాయి**

ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్-1, టైర్-2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్వాసంగ్‌కు ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ - లెదర్ ఫుట్‌వేర్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్వాసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు. అడిడాస్ సహా గ్లోబల్ బ్రాండ్లకు క్షఇఓ సరఫరాదారుగా హ్వాసంగ్ ఉండనుందని వెల్లడించారు. తొలి దశలో ఎగుమతులు.. ఆపై దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. అలాగే బుసాన్‌లోని షూఆల్స్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ ఫ్యాక్టరీని మంత్రి లోకేశ్ సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో బూట్ల తయారీ ప్రక్రియను పరిశీలించారు. మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, స్మార్ట్ చిప్‌లతో తయారయ్యే షూస్‌పై ఆసక్తి కనపరించారు. పాదాల ఆరోగ్యానికి ప్రత్యేక వైబ్రేషన్ చిప్ టెక్నాలజీని లోకేశ్ పరిశీలించారు. రక్తప్రసరణ మెరుగుదల, కండరాల అలసట తగ్గించే స్మార్ట్ ఫుట్‌వేర్ తయారీ గురించి ఆయన తెలుసుకున్నారు. 'పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సీఈవో , ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ,ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో బుసాన్‌లో సమావేశ మయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని వివరించాను' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# డైట్ ఛార్జీలు 10% పెంపు

**మొదటిపేజీ తరువాయి**

విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని, అందుకే వారికి అన్ని విధాలా మెరుగైన అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

సంక్షేమ శాఖల సమీక్షలో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. హాస్టళ్ల స్థానంలో మరిన్ని గురుకులాలు నిర్మించాలని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల మరమ్మత్తులకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టు కింద ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు.

పొగాకు కొనుగోళ్లపై కూడా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కిలోకు రూ.200 కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని కంపెనీలను ఆదేశించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోళ్లు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరించారు. టొబాకో బోర్డు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అయితే అవసరానికి మించి పొగాకు సాగు కావడం, ఎగుమతులు తగ్గడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని అధికారులు, కంపెనీల ప్రతినిధులు సీఎంకు వివరించారు.

# గూటుపల్లి రైతులకు ఊరట

**నిషేధిత జాబితా నుండి 2074 ఎకరాలు తొలగింపు -రైతుల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్**

**గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని వెల్లడించిన మైనారిటీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**అమరావతి, జులై 08( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని గూటుపల్లి గ్రామ భూములకు నిషేధిత భూముల జాబితా నుండి విముక్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గూటుపల్లి పరిధిలో నిషేధిత జాబితాలో కొనసాగుతూ వస్తున్న 2074.59 ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జీవో నెంబర్ - 77ను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. రైతుల వినతి మేరకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని గూటుపల్లి గ్రామ పరిధి లోని 142 సర్వే నెంబర్లలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసినట్లు మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.




**వక్ఫ్ ఆస్తుల జాబితాలోకి చేర్చడంతో ఇబ్బందులు**

రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రెవిన్యూ శాఖలో తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో రైతులకు సంబంధించిన, సాగు చేసుకుంటున్న భూములను నిషేధిత 22ఏ జాబితాలోకి చేర్చడం తో పట్టాదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామ పరిధిలోని భూములు కూడా ఆనాడు 22ఏ జాబితా లోకి చేరాయి. గ్రామంలో ఉన్న 215 సర్వే నంబర్లను (195 పట్టా భూములు, 18 సర్వీస్ ఇనామ్ భూములు మరియు 2 ఎండోమెంట్ భూములు) రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ూ(1)(సి ) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితాలో వక్ఫ్ ఆస్తులుగా చేర్చారు. దీని ఫలితంగా దాదాపు 1,000 మంది ఖాతాదార్లు రిజిస్ట్రేషన్లు, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు పడుతూ వచ్చారు. గూటుపల్లి సమస్య మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వద్దకు వచ్చింది. వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్ విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకుబ్ భాషా లను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు విచారణ చేసిన అధికారులు గూటుపల్లి గ్రామంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చబడి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనని నివేదించారు. ఫలితంగా 142 సర్వే నంబర్లలోని 2074.59 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22-ఎ(1)(సి) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించాలని ఆదేశిస్తూ జీవో నెంబర్ -77 ను ప్రభుత్వం జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న మరో 613.84 ఎకరాల విస్తీర్ణం గల మిగిలిన 74 సర్వే నంబర్ల విషయంలో తదుపరి సవివరమైన పరిశీలన మరియు ధృవీకరణ అవసరముందని, త్వరలో దీనిని కూడా పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి ఉత్తర్వులు జారీ చేసిందని మైనారిటీ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కాగా తమ గ్రామ సమస్యను, రైతుల ఇబ్బందులను ప్రత్యేకంగా గుర్తించి నిషేధిత జాబితా నుండి తమ భూములను తొలగించడం పట్ల గూటుపల్లి రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత పథకాలు ఎవరడిగారు?

**మొదటిపేజీ తరువాయి**

లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు.విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. “ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?“ అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చుని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది.2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# ఎస్సీలను పావులుగా వాడుకుంటున్నారు

## రాజకీయ నేతల తీరుపై మండిపడ్డ మాధవ్

**విజయవాడ,జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**




రాష్ట్రంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయని.. ఎస్సీలను పావులుగా వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎవరినైనా ఏది పడితే అది మాట్లాడొచ్చని అనుకుంటున్నారని.. హిందూ దేవతలను తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడిన తర్వాత అరెస్టు చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారన్నారు. సినిమా తారలు, యూట్యూబర్స్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వీరిపై ఎందుకు దేశద్రోహం కేసులు పెట్టకూడదని ప్రశ్నించారు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చేందుకు ఎస్సీలను వాడుకుంటున్నారని ఆరోపించారు. విదేశీ శక్తులు కూడా కుట్రలో పాలు పంచుకుంటున్నాయన్నారు. విద్రోహ కార్యకలాపాలు చేసే వాళ్లు అందరూ ఇక్కడకు చేరుకుంటున్నారని తెలిపారు. హైకోర్టు తీర్పును ఉద్దేశించి పలువురు సభలు పెట్టి మాట్లాడుతున్నారని అన్నారు. ఏపీలో పెద్ద నాటకం జరుగుతోందని మాధవ్ అన్నారు. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారని తెలిపారు. హిందువులపై విషం కక్కుతున్నారని వ్యాఖ్యానించారు. సంఘ విద్రోహ శక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదని మాధవ్ పేర్కొన్నారు.

--------

# పెట్టుబడులపై ఆసక్తి

**మొదటిపేజీ తరువాయి**

ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక్ , థామస్ ఫ్రోలిక్, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

# హస్తకళాకారులకు ఉచిత వైద్యశిబిరం

**మొదటిపేజీ తరువాయి**

పవన్ కల్యాణ్ సూచనతో హస్తకళాకారుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే విధంగా క్లస్టర్ల వారీగా వైద్య శిబిరాలను అధికారులు ప్రారంభించారు. నరసాపురంలో 105 మంది లేస్ కళాకారులకు పరీక్షలు నిర్వహించగా, 37 మందికి కంటి సంబంధిత సమస్యలు ఉన్నట్లుగా నిర్ధారించారు. అందులో 16 మందికి కళ్లలో శుక్లాలు ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు. అవసరమైన వారికి వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో శస్త్రచికిత్స చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నపాటి దృష్టి సమస్యలు ఉన్న 21 మందికి కళ్ల జోళు ఇప్పించేలా ఏర్పాట్లు చేశారు.శ్రీకాళహస్తిలో మొత్తం 53 మంది హస్తకళాకారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక పరీక్షలతో పాటు అన్నిరకాల ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మహాలక్ష్మితోపాటు అందే లక్ష్మి అనే మరో లేస్ కళాకారిణినిని ప్రత్యేక వాహనంలో పెదకాకానిలోని శంకర కంటి ఆస్పత్రికి పిలిపించి పవన్ కల్యాణ్ పరీక్షలు చేయించారు. ఇరువురికీ దృష్టి దోషాలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. కళ్లజోళ్లు, ఐ డ్రాప్స్, మందులు ఇచ్చి పంపించారు.

# వైఎస్సార్ 77వ జయంతి..

**మొదటిపేజీ తరువాయి**

వైసీపీ అధినేత జగన్ కడప జిల్లా ఇడుపులపాయకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి, అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు వైసీపీకి చెందిన ముఖ్య నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అంజలి ఘటించారు.వైఎస్సార్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు.

# దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సోదాలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ సోదాల్లో పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపనున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 11 మంది నిందితులు, ఓ బాలుడిని జువెనైల్ నుంచి అదుపులోకి తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. విజయవాడ పోలీసులు మార్చిలో నమోదు చేసిన కేసును మేలో ఎన్ఐఏకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడు రెహ్మతుల్లా షరీఫ్ మహ్మద్ నివాసంలో గతంలో ఐసిస్, ఏక్యూఐఎస్‌కు సంబంధించిన అభ్యంతరకర ప్రచార సామగ్రి లభ్యమైంది. గతంలో స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఎన్ఐఏ అధికారులు ఇవాళ సోదాలు నిర్వహించారు. అరెస్టైన నిందితులు దేశంలోని యువతను జిహాదీ భావజాలం వైపు మళ్లించే ప్రయత్నాలు చేసినట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. విదేశీ హ్యాండ్లర్లతో ఆన్‌లైన్ ద్వారా సంబంధాలు కొనసాగిస్తూ ఉగ్ర భావజాలాన్ని వ్యాప్తి చేసినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. దేశాన్ని అస్థిరపరిచి 'ఖలీఫత్' స్థాపనకు కుట్ర పన్నిన వారిని గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు.

# బాధితులందరికీ న్యాయం చేస్తా

## ఆదరణ చిట్‌ఫండ్ చైర్మన్ రామకృష్ణ

**అనంతపురం క్రైమ్, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** చిట్‌ఫండ్ ద్వారా చెల్లించాల్సిన మొత్తాన్ని బాధితులందరికీ ఇచ్చి న్యాయం చేస్తానని ఆదరణ చిట్‌ఫండ్ చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం చైర్మన్ రామకృష్ణ ఉపాధ్యాయ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**పాలేకర్ విధానంలో 130 ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం**

ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ చిట్ మెంబర్లు, సొసైటీ మెంబర్లు, ప్రామిసరీ నోట్ల హోల్డర్లకు ఆదరణ చిట్టిపండు ద్వారా రావాల్సిన మొత్తాన్ని విడతల వారీగా అందజేస్తామని అన్నారు. అందులో భాగంగా తనపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం ఓ పత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని అయితే ఈ చిట్ ఫండ్ వ్యవహారానికి ఏ రాజకీయ పార్టీకి, నాయకులకు గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధితులందరికీ న్యాయం చేయడం తన బాధ్యతేనని



హామీ ఇచ్చారు. గత 20 ఏళ్లుగా చిట్‌ఫండ్, సొసైటీ, ఆర్గానిక్ ఫార్మింగ్ తదితర రంగాల్లో వ్యాపారాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పాలేకర్ విధానంలో 130 ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం చేపట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగినట్లు తెలిపారు.

**తాము మోసాలకు పాల్పడాల్సిన అవసరం లేదు**

కరోనా సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో చిట్‌ఫండ్ చెల్లింపులు ఆలస్యమయ్యాయని, అనంతరం వచ్చిన పాలసీ మార్పులు కూడా పరిస్థితిని మరింత సంఆవేదన వ్యక్తం చేశారు. సంస్థకు వచ్చిన నిధులన్నీ వ్యాపారాల అభివృద్ధికే పెట్టుబడిగా పెట్టామని, సేవా కార్యక్రమాలు నిర్వహించే తాము మోసాలకు పాల్పడాల్సిన అవసరం లేదని అన్నారు. కొంతమంది దురుద్దేశంతో హంగామా సృష్టించి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీశారని, 15 నుంచి 20 మంది చేసిన చర్యల వల్ల సంస్థ తీవ్రంగా నష్టపోయిందని ఆరోపించారు. ఓ సీఐ బంధువైన మహిళ ఒత్తిడితో మెచ్యూరిటీ గడువు పూర్తికాకముందే తన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకుని, అనంతరం మళ్లీ కేసు నమోదు చేయించడంతో సంస్థ ఆస్తులన్నీ హోల్డ్‌లోకి వెళ్లాయని చెప్పారు. కోర్టులో 820 మందికి చెల్లింపులు చేయాల్సి ఉందని అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. తనపై నమోదైన రెండు కేసుల్లో ఒక కేసు వేసిన వారే ఇప్పుడు ఉపసంహరణకు ముందుకొచ్చారని తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారికి చెల్లించాల్సిన మొత్తం రూ.20 కోట్లు లోపు మాత్రమేనని, బాధితులందరికీ న్యాయం జరిగేలా చెల్లింపులు పూర్తి చేస్తానని స్పష్టం చేశారు.

# ఘనంగా వైఎస్సార్‌ఆర్ జయంతి వేడుకలు

## వైఎస్సార్‌ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం -ఇమామ్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**అనంతపురం సంక్షేమం, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో వైఎస్సార్‌ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 77వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. జోహార్ వైయస్సార్ జోహార్, అమర్ రహే, అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

**ప్రజా సంక్షేమం కోసం చేసిన అభివృద్ధి ఆదర్శనీయం**

ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన అపారమైన సేవలను, ప్రజా సంక్షేమం కోసం ఆయన పడిన తపన, ప్రజలకు చేసిన సేవలు, సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధి



ఆదర్శనీయమన్నారు. అదేవిధంగా రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి ఫీజు రీ ఎంబార్స్మెంట్, నిరుపేద కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి జీవితాల్లో వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు వెలుగు నింపాయి అని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ వైయస్సార్ లేని లోటు కనబడుతోంది అన్నారు.

**షర్మిల రెడ్డి గారి నేతృత్వంలో తిరిగి రాజన్న పాలన**

ఈరోజు పాలకులు రాష్ట్రంలో, దేశంలో సంక్షేమ పథకాలను పక్కనపెట్టి ఓటు చోరీ, సిట్ చోరీ, పేపర్ లీకులతో యువత భవిష్యత్తు, ధరల పెంపుతో ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నా ఎన్డీయే ప్రభుత్వాన్ని బుద్ధి



చెప్పే రోజులు దగ్గర పడ్డాయి, ప్రజలు రాబోయే రోజుల్లో ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడతారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి గారి నేతృత్వంలో తిరిగి రాజన్న పాలన కాంగ్రెస్ పార్టీ తీసుకొని వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని తిరిగి బలోపేతం చేస్తూ డాక్టర్ వైయస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగిస్తాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు నూరుల్లా, జాకీర్, ముజమ్మిల్, మసాలా రవి, హరి రాయల్, దాదా ఖలందర్, శ్రీనివాసులు, లోకనాథం, చేతన్ నందన్ రెడ్డి, చరణ్ తేజ్, షణ్ముఖ్, జగదీష్, ఆది, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు పట్టణం నందు దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

**గుంతకల్ జూలై 08 ( రిపబ్లిక్ న్యూస్)** గుంతకల్ పట్టణం నందు దిగవత స్వర్గీయ డాక్టర్ వై ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆధ్వరంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ గుంతకల్ వైసిపి మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు.గుంతకల్

నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి.

ముందుగా మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన ప్రజలకు అందించిన సంక్షేమ పాలన, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా వెళ్లి వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. "రాజన్న రాజ్యం చిరస్థాయి", "వైఎస్సార్ ఆశయాలే మా మార్గం" అంటూ కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.తదుపరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అంజి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన బెడ్‌షీట్లు అందజేసి మానవతా సేవా కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ ప్రజలకు అండగా నిలవడం ప్రతి కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు,గుంతకల్ పట్టణం మరియు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళు లర్పించారు..

# కర్నూలు జిల్లాలో 5వ విడత మొబైల్ రికవరీ మేళా

**రూ.1.36 కోట్ల విలువైన 679 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత**

**మొత్తం ఐదు విడతల్లో రూ.6.20 కోట్ల విలువైన 3,081 మొబైళ్ల రికవరీ**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)** మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఊరటనిస్తూ కర్నూలు జిల్లా పోలీసులు మరోసారి విశేష ఫలితాలు సాధించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన "5వ విడత మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ 679 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ.1.36 కోట్లుగా అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇప్పటివరకు నిర్వహించిన ఐదు విడతల మొబైల్ రికవరీ కార్యక్రమాల ద్వారా మొత్తం 3,081 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.6.20 కోట్లు అని పేర్కొన్నారు.

**విడతల వారీగా రికవరీ వివరాలు:**

మొదటి విడత 600 మొబైళ్లు (రూ.1.20 కోట్లు)



రెండో విడత 604 మొబైళ్లు (రూ.1.30 కోట్లు)

మూడో విడత 669 మొబైళ్లు (రూ.1.20 కోట్లు)

నాలుగో విడత 529 మొబైళ్లు (రూ.1.10 కోట్లు)

ఐదో విడత 679 మొబైళ్లు (రూ.1.36 కోట్లు)

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, కర్నూలు పోలీసుల ప్రత్యేక పోర్టల్ ద్వారా కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని ఎస్పీ సూచించారు.

కర్నూలు పోలీస్ మొబైల్ థెఫ్ట్ పోర్టల్

ఈ సేవ పూర్తిగా ఉచితమని, మొబైల్ రికవరీ కోసం ఎలాంటి రుసుము లేదా ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

కేరళ, మహారాష్ట్ర, ముంబై, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్లు తెలిపారు. నందికొట్కూరుకు చెందిన హిదయతుల్లా ఫోన్‌ను కేరళ నుంచి, ఆదోనికి చెందిన రామాంజనేయులు ఫోన్‌ను మహారాష్ట్ర నుంచి, దేవరగట్టుకు చెందిన హరికృష్ణ ఫోన్‌ను ముంబై నుంచి, ఆదోనికి చెందిన వెంకటేశ్వరరావు ఫోన్‌ను రాజస్థాన్ నుంచి, కర్నూలుకు చెందిన భాను ఫోన్‌ను కర్ణాటక నుంచి రికవరీ చేసి అప్పగించారు.మొబైల్ ఫోన్లలో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్లు, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన డేటా ఉండే కారణంగా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఆధునిక మొబైళ్లలో అందుబాటులో ఉన్న భద్రతా ఫీచర్లను వినియోగించుకోవాలని కూడా తెలిపారు. మొబైల్ ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ ల్యాబ్ పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కృష్ణమోహన్, సీఐలు మధుసూదన్‌రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, టెక్నికల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

## సేవదుక్పడంతో ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవ చేయాలి- కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం

**పాణ్యం, ప్రతినిధి, జులై 08,** స్థానిక శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల, నంద్యాలలో కళాశాల చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు జన్మదినోత్సవాన్ని అనే పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం గారు




ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సమాజ సేవలో యువత ముందుండాలని, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో వైద్యుల బృందం ఆధ్వర్యంలో రక్త సేకరణ చేపట్టబడింది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. నాగరాజు సమన్వయంతో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవకు అంకితమైన ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.

# 22 వార్డ్ లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజిరి ఖాజా

**అనంతపురం/గుంతకల్ జూలై 08 ( రిపబ్లిక్ న్యూస్)** గుంతకల్ పట్టణం నందు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజరి కాజా ఆధ్వర్యంలో గుజరి కాజా మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు ఈరోజు గుంతకల్ నియోజక వర్గం 22 వ వార్డ్ నందు మేరకు 22 వ వార్డు లో గల 59 మరియు 60 పొలింగ్ బూత్లోనందు ఎస్ ఐ ఆర్ ప్రొగ్రాంలో నిర్వహించారు బాగంగా



ఈదురు (దీూా) సాయి కృపా / వర లక్ష్మి ఆర్ పి వరలక్ష్మి, మరియు ఆర్ పి సుజాత ప్రతి ఇంటింటా మరియు కోన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6/7/8 వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది వారితో పాటు 22 వ వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, (దీూా) షైక్ సైపుల్లా,బోయ సురేష్ ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, కొలిమి రామాంజనేయులు, మల్లికార్జున, కె వలి భాష , వి.రహంతుల్లా,అజీమ్, ఎ.రఫీక్ మరియు (ఆర్ డి ఓ , యమ్ ర్ ఓ ),మునిసిపల్ ఆఫీస్ కార్యాలయం సిబ్బంది పర్యవేక్ష చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# జీవో 396ను వెంటనే రద్దు చేయాలి

**అనంతపురం/ గుత్తి, జులై 8: (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి దస్తావేజు లేఖరుల జీవనోపాధిని దెబ్బతీసే జీవో నం.396ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని గుత్తి దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ప్రభుత్వ నిర్ణయానికి నిరసన తెలిపారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా లేఖరులు మాట్లాడుతూ.. జీవో 396



ప్రకారం రిజిస్ట్రేషన్ సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే దస్తావేజు లేఖరుల సేవలకు ప్రాధాన్యం తగ్గిపోతుందని, వేలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న తమ వృత్తిని నిర్వీర్యం చేసే నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. జీవో అమలుతో లేఖరులతో పాటు వారి కుటుంబాలు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. వెంటనే జీవోను రద్దు చేసి లేఖరుల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవిటి రమణ, బండి సత్య , ఆవిటి అనంత, రామకృష్ణ, రంగస్వామి, నిరంజన్, రఘు, ఇలియాస్, తాజు, సిరాజ్, హరిబాబు, సాయి, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలి

## రాజకీయ పార్టీలకు తహశీల్దార్ పిలుపు

**అనంతపురం/గుత్తి, జూలై 8: (రిపబ్లిక్ న్యూస్)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని గుత్తి తహశీల్దార్ పుణ్యవతి కోరారు. బుధవారం



తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా, ఓటరు జాబితాలోని వివరాలను సరిచేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు తదితర అంశాల్లో ప్రజలకు సహకరించి ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలోని ప్రతి బూత్ పరిధిలో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను రాజకీయ పార్టీలు పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా సవరణ పూర్తయ్యేలా అన్ని పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హుసేనాపురం గ్రామంలో వైఎస్ఆర్ 77వ జయంతి ఘనంగా



**ఓర్వకల్ ప్రతినిధి, జులై 8 (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలోబుధవారం రోజు సాయంకాలం న హుస్సేనాపురం గ్రామం నందు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమం ను వై ఎస్ ఆర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది, కార్యక్రమం లో హుస్సేనాపురం గ్రామం లోని వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది కార్యక్రమం ను జయప్రదం ఇచ్చేశారు

# రాయితీపై వచ్చే స్ప్రే పంపులను రైతులు సద్వినియోగం చేసుకోండి

### తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ జూలై 8 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ వారు 50% సబ్సిడీపై స్ప్రే పంపు లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నికి ముఖ్య అతిథిగా కప్పట్రాళ్ల మల్లికార్జున, టిడిపి యువ నాయకులు సురేంద్రనాయుడు హాజరై రైతులకు స్ప్రే పంపులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధిక రేటుతో పంపులు కొనలేని రైతులకు మంచి వరం లాంటిదని ఈ అవకాశాన్ని కల్పించినటువంటి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారికీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వైకుంఠం శివప్రసాద్ అన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రైతులందరికీ ఈ చక్కటి అవకాశం కల్పించిన అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంజి స్వామి గారికి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద కౌలుట్లయ్య. సందుపాలెం లాలప్ప, ఎర్రకౌలుట్ల, పెద్ద పాపన్న, సుధాకర్. వీరేష్ , తిప్పన్న , వెంకటేష్, కౌలయ్య,రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అధికారులు గ్రామాలకు అభివృద్ధికి కృషి చేయాలి

### ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవ రెడ్డి




**బండి ఆత్మకూరు, జూలై 8, ( రిపబ్లిక్ న్యూస్ ) :** గ్రామ పంచాయతీల్లో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేళాపాళా లేని విద్యుత్ కోతలతో ప్రజలు రైతులు అల్లాడిపోతున్నారని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఏఈ కంబగిరి కి సూచించారు. విద్యుత్ కోతలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ఎరువుల పంపిణీ యాప్ తో రైతులు ఇబ్బంది పడుతున్నారని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వమే ఎకరాకు రెండు బస్తాలు చొప్పున డిఏపి వాడాలని సూచించినప్పటికీ ప్రస్తుతం రైతులకు కనీస మోతాదు కంటే తక్కువగా ఒక ఎకరాకు కేవలం అర బస్తా మాత్రమే పంపిణీ చేస్తే రైతులు పంటలు ఏ విధంగా పండిస్తారని ప్రశ్నించారు. కొందరి రైతుల భూ వివరాలు ఆన్లైన్ నందు విస్తీర్ణం తక్కువగా ఉందని రైతుల సమస్యలను పరిష్కరించి యూరియా అందాల చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులకు కేటాయించి సౌకర్యావంత ప్రయాణానికి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో క్లోరినేషన్ చేయడం లేదని కొందరు సభ్యులు సభా దిష్టికి తీసుకురాగా ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కి సమస్యను పరిష్కరించాలని కోరారు. అంతకంటే ముందు మండల అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు పద్మావతమ్మ,ఎంపిడిఓ గాయత్రీ, ఆర్డబ్ల్యూసీ ఏ ఈ లక్ష్మీనరసింహ, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, విద్యుత్ ఏ ఈ కంబగిరి, డాక్టర్లు దినేష్ బాబు, డాక్టర్ అనూష, ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సమావేశం



**చిప్పగిరి, జూలై, 8,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం మండల స్థాయి సమావేశం మండల కన్వీనర్ పురుషోత్తం, క్లస్టర్ ప్రభాకర్, ఆధ్వర్యంలో నిర్వహించారు, మండల కన్వీనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పల్ల శ్రీనివాస్ సారథ్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వైకుం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాను మేరకే ఈ సమావేశం నిర్వహించామని, ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రామ్ గురించి ఏజెంట్లా చర్చించారు, ఆ సమస్యలపై మాయి టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల సెక్రెటరీ కోణంకి అనిల్ కుమార్, గుమ్మనూరు శ్రీనివాసులు, ఉసిని వెంకటేష్, బోయ తిమ్మప్ప ,బంటనహాళ్ రాఘవేంద్ర, వైకుంఠం దినేష్, సంఘాల భాస్కర్ ,నారాయణ స్వామి, ఉమామహేశ్వర స్వామి ,తిమ్మాపురం మోహన్, సుడి దుర్గయ్య, లాలెప్ప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు డిఆర్ఎమ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భరత్ కుమార్ రెడ్డి.




**రైల్వే కోడూరు**
**జూలై 8 రిపబ్లిక్ న్యూస్.**
రేణిగుంట రైల్వే స్టేషన్ నందు గుంతకల్ డి అర్ ఎం చంద్రశేఖర్ గుప్తాను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు, గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి. తెలిపారు ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఏరియాలో రైల్వే కోడూరు రాజంపేట మరియు పీలేరుకు సంబంధించిన అండర్ బ్రిడ్జిస్, మరికొన్ని స్టాపేజెస్ గురించి డి ఆర్ ఎం దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయనను కోరారు, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా సానుకూలంగా స్పందించ త్వరలో వినతి పత్రం ద్వారా మీరు అడిగిన సమస్యలకు పరిష్కారం చెబుతామని తల్లెం భరత్ కుమార్ రెడ్డికి డిఆర్ ఎం హామీ ఇచ్చారు ఈ సమావేశంలో ఆయనతోపాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వేరుశనగ విత్తనాల పంపిణీతో రైతులకు అండగా ప్రభుత్వం

### జిల్లెడబుడకల రెవెన్యూ పరిధి రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ జూలై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** దేవనకొండ మండలం జిల్లెడబుడకల రెవెన్యూ పరిధిలోని రైతులకు ఈరోజు (08-07-2026) వేరుశనగ విత్తనాలను రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించడం ద్వారా ఖరీఫ్ సాగు విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర సదుపాయాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రైతులు అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వర్షాభావంతో విలవిల్లాడుతున్న రైతులను వెంటనే ఆదుకోవాలి

### పందికోన రిజర్వాయర్ నుంచి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం

**దేవనకొండ, జూలై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** దేవనకొండ మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పందికోన రిజర్వాయర్ నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల డిప్యూటీ తహసీల్దార్‌కు రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ, మండలంలో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఇప్పటికే విత్తనాలు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సాగు ప్రారంభించినప్పటికీ వర్షాభావం కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.
పందికోన రిజర్వాయర్‌లో అందుబాటులో ఉన్న నీటిని అత్యవసరంగా విడుదల చేసి సాగునీటిని అందించాలన్నారు. సాగునీరు అందితే వేలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు కాపాడబడటంతో పాటు రైతులకు భారీ నష్టం తప్పుతుందని పేర్కొన్నారు.వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంత రైతుల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పశువులకు తాగునీరు, మేత కూడా కొరత ఏర్పడుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా రోజురోజుకూ తీవ్రంగా మారుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అవసరమైన సాగునీటితో పాటు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రాన్ని స్వీకరించి, రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి చేరవేస్తామని, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళా రైతులు మరియు మండలంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జాతీయ ఆహార నూనె గింజల పథకం కింద ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ

### నేలతలమారి, గుండ్లకొండ, జిల్లెడుబుడకల గ్రామాల రైతులకు 'విశిష్ట' రకం విత్తనాల అందజేత








**దేవనకొండ, జూలై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని నేలతలమారి, గుండ్లకొండ, జిల్లెడుబుడకల గ్రామాల రైతులకు జాతీయ ఆహార నూనె గింజల పథకం కింద 'విశిష్ట' రకం ఉచిత వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి ఖరీఫ్ సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఎఫ్‌పీఓ (శ్రీరా) గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కెవికె (ఖఎఖ) శాస్త్రవేత్త రాఘవేంద్ర ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ నాణ్యమైన విత్తనాలతో సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. విత్తన శుద్ధి, ఎరువుల సమతుల్య వినియోగం, చీడపీడల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని పంట ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు అందిస్తారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, ఎఫ్‌పీఓ చైర్మన్ కృష్ణ నాయక్, ఏఈఓ రంగన్న, వీఏఏ నవీన్ కుమార్, ఎంపీఈఓ వినయ్ కుమార్, నరసింహులు తదితర అధికారులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఉచిత వేరుశనగ విత్తనాలను స్వీకరించి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జుటూరు మారయ్య







**చిప్పగిరి, జూలై, 8, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి అంబేద్కర్ సర్కిల్ నందు బుధవారం మండల కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జుటూరు మారయ్య పాల్గొన్నారు, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు,ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రెండ్లు, పండ్లు పంపిణి చేయడం జరిగింది, మండల కన్వీనర్ మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి ఆదేశాల మేరకే కార్యక్రమం నిర్వహించామని,నిరుపేద ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచినా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూటూరు మారయ్య మాట్లాడుతూ నిరుపేదలకు దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీ పథకశీ తెచ్చిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని,ప్రజల కన్నీటిని తుడవడానికి నేను ఉన్నాను అంటూ.. కోట్లాది మందికి భరోసా ఇచ్చిన నాయకుడు డాక్టర్ వైయస్ఆర్ అని ,ప్రతిపక్షంలో ఉన్నా.. పాలక పక్షంలో ఉన్నా.. ఆయన ఎప్పుడూ ప్రజల పక్షమే నిలిచిన మహానేత అని, వైయస్సార్ ను మరొకసారి స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీ వింగ్ ఉపాధ్యక్షులు ఓబులేష్, కో కన్వీనర్ కొండా శేఖర్, సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, మండలం అబ్జర్వర్ ఈశ్వరయ్య, మాజీ సర్పంచులు నాగేంద్ర, సేనాపతి, మాజీ వైస్ సర్పంచ్ హనుమంతు, బంటనహాళ్ రమేష్ చందు,దూల్తాపురం దామోదర్,గుమ్మనూరు ,హనుమంతు,తిమ్మాపురం ఓబులపతి,శేఖర్,,నేమకల్, కాజీ పురం నాగరాజు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన, డి ఐ జి, ఎస్పీ

**ఆలూరు, జూలై,08, (రిపబ్లిక్ న్యూస్ )** పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య కూతురు డాక్టర్ చంద్రిక, డాక్టర్ యశ్వంత్ వివాహ వేడుకలు అనంతరం బుధవారం పత్తికొండ డిఎస్పివెంకటరామయ్య గృహానికి వెళ్లి, డి ఐ జి ,కోయా ప్రవీణ్ కుమార్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పుష్పగుచ్ఛం అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీంతో కర్నూలు అనంతపురం జిల్లా పోలీస్ యంత్రాంగం అక్కడికి చేరుకొని డీఎస్పీ పెళ్లి విందు స్వీకరించారు. అనంతరం ఒకరికొకరు ముచ్చటించి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ వివాహ కార్యక్రమానికి కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లా, కడప జిల్లా తో పాటు, ఆంధ్ర పక్క రాష్ట్రం కర్ణాటక నుండి రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేతలు, . మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుమారుడు, ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, మంత్రాలయం ఇన్చార్జి





రాఘవేంద్ర రెడ్డి,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్,తుగ్గిలి నాగేంద్ర, బెవనహాలు హనుమంతప్ప, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేష్, గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ,మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు గుంతకల్లు చిన్నబాబు, వాల్మీకి రాష్ట్ర సేనా అధ్యక్షుడు ఏరూరు రంగస్వామి, చిప్పగిరి ఎంపీపీ జూటూరు హేమలత భర్త దేగులపాడు మారయ్య, గుమ్మనూరు నారాయణప్ప, ఆలూరు దేవేంద్రప్ప, ఎల్లార్తి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ చందోలి తిరుపాలు, చిప్పగిరి దళిత సీనియర్ నేత మాజీ సర్పంచ్ గోవిందన్న,పత్తికొండ ఆర్డిఓ ఓబులేసు, తో పాటు ఆయా జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ప్రైవేటు అధికారులు, వివిధ హోదాల్లోని నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, పాల్గొన్నారు.బోయ గడ్డ బ్రదర్స్, తో పాటు తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. వివాహం లో పలువురు నేతలు ఒకరికొకరు పలకరింపులు ఆప్యాయత వివాహంలో కొనసాగింది. పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య అనంతపురం జిల్లా తో పాటు కర్నూలు జిల్లా, కడప జిల్లా, పక్క కర్ణాటక రాష్ట్రం రాజకీయ నేతలతో పాటు వివిధ హోదాల్లోని నేతలతో అందరికీ తెలిసిన అధికారి కావడంతో అన్ని పార్టీల నేతలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రత్యేక తోరణాలతో ప్రజాప్రతినిధులను బోయ గడ్డ ఫ్యామిలీ ప్రత్యేక ఆహ్వానం పలికి స్వాగతించారు.

# కర్నూలులో ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు

### వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నివాళులు కేక్ కట్ చేసి సంబరాలు - మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)**
దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ తో పాటు వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి, బుట్టా రేణుక మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అందించిన సుపరిపాలన, సంక్షేమ పాలన ప్రజల



హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా వైఎస్ఆర్ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచారన్నారు.
వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమమే



లక్ష్యంగా రాజకీయాలు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం వైఎస్ఆర్ జయంతి నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది.
"ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి ఘన నివాళులు."

# ఉపాధి హామీ పనులు హార్టికల్చర్ లక్ష్యాలపై సమీక్ష

### వారం రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి - ఓర్వకల్ ఎంపీడీవో అనసూయ



**ఓర్వకల్ ప్రతినిధి, జులై 8 (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం రోజున మీటింగ్ ఎంపీడీవో నాగ అనసూయ ఆధ్వర్యంలో జరిగినది, ఈ మీటింగ్ కు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీవో ఈసీ పాల్గొనడం జరిగినది, ఈ సమావేశం ఎందుభువన్ డ్యూరింగ్ ఆఫ్టర్ ఎక్కువగా ఉన్నాయి వాటిని వన్ వీక్ లో కంప్లీట్ చేయమని చెప్పడం జరిగింది మరియు హార్టికల్చర్ మిగిలిపోయిన రైతులను గుర్తించి మంజూరు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగినది, ఏ ఒక రైతు కూడా ఆర్టికల్చర్ రాలేదని మిగిలిపోకూడదని అందరికీ సూచనలు ఇవ్వడం జరిగినది

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

**: చింత సురేష్ బాబు**
**నేరస్తులు, దేశద్రోహులను వైఎస్సార్‌సీపీ ప్రోత్సహిస్తోందని విమర్శ**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)**
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైఎస్సార్‌సీపీ నాయకులు కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఆరోపించారు.
స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుండగా, వైఎస్సార్‌సీపీ మాత్రం నేరాలకు పాల్పడుతున్న వారిని సమర్థించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కొందరు వ్యక్తులతో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తూ, తిరిగి జనసేన కార్యకర్తలు స్పందిస్తే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కొందరు వ్యక్తులు



హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నప్పటికీ, వారికి వైఎస్సార్‌సీపీ మద్దతు ఇవ్వడం విచారకరమని పేర్కొన్నారు.
సుగాలి ప్రీతి కేసు అంశాన్ని ప్రస్తావిస్తూ, గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవోపై సుగాలి పార్వతి అభ్యంతరం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అలాగే కేసు విచారణకు సంబంధించి గతంలో చేసిన ఆరోపణలు, ప్రస్తుతం తీసుకుంటున్న వైఖరి మధ్య విరుద్ధత ఉందని విమర్శించారు.

ప్రజలకు సహాయం చేసిన వ్యక్తులపై వరుసగా కేసులు నమోదు చేయడం వల్ల సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టే వారిలో భయాందోళనలు ఏర్పడే పరిస్థితి నెలకొంటోందని ఆయన అన్నారు. గతంలో అన్యాయానికి గురైన బాధితులకు జనసేన కార్యకర్తలు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి పట్ల తీసుకుంటున్న వైఖరిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బజారి, కొండల్, షబ్బీర్, సుధాకర్, మధు, ఈరేష్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను మున్సిపల్ వాహనానికే ఇవ్వండి..

### నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి -స్వచ్ఛ నగర నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం

### పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మత్తు చేయాలని అధికారులకు ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)**
నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి వ్యర్థాలను మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంగారుపేట, భాగ్యనగర్, పందిపాడు, ముజఫర్ నగర్, ఎస్టీబీసీ కళాశాల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముజఫర్ నగర్‌లోని పైప్‌లైన్ లీకేజీ సమస్యను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.
అలాగే టీజేఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదు ప్రాంతాన్ని పరిశీలించి అర్జీదారులతో మాట్లాడారు. నగరంలో పరిశుభ్రతను కాపాడాలంటే ఇంటి చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, కాలువల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు.
ఇలా చేయడం వల్ల దోమలు, ఈగలు, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంతో పాటు నగర పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఇంటింటికీ




చెత్త సేకరణ చేస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. స్వచ్ఛ నగర నిర్మాణం కేవలం నగరపాలక సంస్థ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన కర్నూలు నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, ఎంజల్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ఓర్వకల్ మండల కేంద్రంలో వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ఓర్వకల్ ప్రతినిధి, జులై 8 (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, కర్నూలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు,ఓర్వకల్ వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాశీరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోవడంతో, పాణ్యం నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు, ఓర్వకల్ వాసి గౌర్రీ శివ కృష్ణ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం విజయవంతంగా జరిగింది,ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమానికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతికి ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు ఓర్వకల్ గ్రామశీ దండే శంకర్ రెడ్డి, తోట పురుషోత్తం రెడ్డి, తోట కృష్ణారెడ్డి, చెన్నూరు నాగలింగేశ్వర రెడ్డి, తోట చంద్రశేఖర్ రెడ్డి, గోవింద రెడ్డి, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రెడ్డి, ఓర్వకల్ మండల యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, సుబ్బా రెడ్డి, మహేశ్వర రెడ్డి, మంజూర్ బాషా, బషీర్, అల్లస్వామి, కాంతయ్య, మాబాషా, స్వాములు, శాలు, బాషా, మద్దిలేటి, అల్లాబాబు, కుర్పయ్య, జెల్ల కృష్ణ, జెల్లా ప్రవీణ్, దిలీప్, అబ్రహం, హరికృష్ణ, ఎల్ల రాజు, రాజేష్, సన్నీతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# టిడిపి పార్టీ కోసం పని చేసినప్రతి కార్యకర్త పార్టీ గుర్తిస్తుంది



**ఓర్వకల్ ప్రతినిధి, జులై 8 (రిపబ్లిక్ న్యూస్)**
టిడిపి పార్టీ కోసంపని చేసిన ప్రతి కార్యకర్తలను, నాయకులను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో SIR ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో 100% పూర్తి చేసిన ఓర్వకల్ మండలానికి చెందిన 22 మంది బూత్ ఇన్‌చార్జ్‌లను నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , అలాగే నందికొట్కూరు ఇన్‌చార్జ్ శ్రీ గౌరు వెంకటరెడ్డి ప్రత్యేకంగా పిలిపించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని మిగతా బూత్ ఇన్‌చార్జ్‌లందరూ కూడా తమ తమ బూత్‌లలో SIR ఓటర్ వెరిఫికేషన్మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

# సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం

### రూ.6.5 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ది - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అనంతపురం సంక్షేమం, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా పయనిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే తప్పు పార్టీ ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రెండేళ్ల వ్యవధిలో 650 మందికి రూ.6.5 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో బుధవారం 18 మంది లబ్ధిదారులకు రూ.11.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

**పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రజాసంక్షేమతి కోరుతూ ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ఆర్థికంగా బలహీన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 32 విడతల్లో 650 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.6.5 కోట్ల సాయం అందించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా కనీసం రూ.కోటి కూడా అందించలేదని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం



సంక్షేమం, అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

# కారుణ్య మరణాలకు మార్గం సుగమం

### సుప్రీం మార్గదర్శకాలను ఆమోదించిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,జులై 8 (రిపబ్లిక్ న్యూస్) ):** చివరి దశలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపిన తాజా మార్గదర్శకాలతో కారుణ్య మరణాలకు సంబంధించిన విధానానికి చట్టబద్ధమైన రూపం లభించింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా తీసుకున్న చర్యగా ప్రభుత్వం పేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, కోలుకునే అవకాశం లేని చివరి దశలో ఉన్న రోగుల విషయంలో నిర్దిష్ట నిబంధనలను అనుసరించి వైద్య బృందం, రోగి కుటుంబ సభ్యులు కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు, వైద్య నిపుణుల అభిప్రాయాలు, రోగి హక్కులు అన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇలాంటి అంశాల్లో వైద్యులు, కుటుంబ సభ్యులు చట్టపరమైన సందిగ్ధ పరిస్థితులను ఎదుర్కొనేవారు. తాజా మార్గదర్శకాలతో నిర్ణయ ప్రక్రియకు స్పష్టత రావడంతో పాటు, చట్టబద్ధమైన రక్షణ కూడా లభించనుంది. దీనివల్ల వైద్య సేవల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు అవసరంలేని న్యాయపరమైన ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు స్పందించే అవకాశాలు లేని రోగుల కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనిచ్చే అవకాశముంది. అయితే ప్రతి కేసును నిర్దేశిత నిబంధనల ప్రకారం పరిశీలించి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుతో ఆంధ్రప్రదేశ్‌లో కారుణ్య మరణాలపై స్పష్టమైన విధానం అమల్లోకి రానుంది.

# ప్రశ్న రావణ్ అలియాస్ జోసెఫ్ వెనుక జగన్ రెడ్డి హస్తం

**- సమతా సైనిక్ దళ్**

**--సాక్షాదరాలతో నిరూపించడానికి సమతా సైనిక్ దళ్ సిద్ధం**

**--రాష్ట్రం లో కులమతలా మధ్య విద్వేషాలు**

**--రెచ్చగొట్టి ఉద్రిక్త పరిస్థితిలు నెల్కొలపడమే వైసీపీ ఎజెండా - రంగయ్య**



**ఎమ్మిగనూరు, జులై, 8.(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** దళిత క్రైస్తవుల యస్ సి హోదా ఉద్యమానికి సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని రంగయ్య పత్రికా ప్రకటన లో తెలిపారు. క్రైస్తవుల యస్ సి హోదా అంశం ఇప్పటిది కాదని 1959 నుండి పోరాటం జరుగుతుంది అని కానీ ప్రస్తుతం ఈ అంశం రాజకీయ ప్రయోజనాలకు వైసీపీ వాడుకోవడం బాధాకరం అని రంగయ్య తెలిపారు.ప్రశ్న రావణ్ వెనుక జగన్ రెడ్డి హస్తం ఉన్నట్టు సాక్షధారాలతో సహా నిరూపించడానికి సమతా సైనిక్ దళ్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఏలూరు దళిత క్రైస్తవ సభ లో గత వైసీపీ లో పదవులు పొందిన పలువురు దళిత నాయకులు ప్రసంగాలలో ఒక్కరు కూడా దళిత క్రైస్తవ యస్ సి హోదా గురించి మాట్లాడలేదని కూటమి ప్రభుత్వం ని టార్గెట్ చేస్తూ విమర్శించడం హైందవ సనాతనన్ని అసభ్యంగా మాట్లాడటం లో జగన్ రెడ్డి కుట్ర బట్టబయలు అయింది అని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. దేశం లో ఏ రాష్ట్రము లోలేని క్రైస్తవులకు బిసి-సి హోదా ని రాష్ట్రము లో చంద్రబాబు గారు కల్పిస్తున్నారని తెలిపారు. దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు మరియు రాజ్యాంగబద్ధ సంస్థలు తీసుకునే నిర్ణయాలు అని కానీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలు, అనవసర రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే వైసీపీ ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అయన తెలిపారు.

దేశంలో దళిత సిక్కులు,బౌద్ధులు కేంద్రంతో పోరాడి యస్ సి హోదా తెచ్చుకున్నారని తెలిపారు.గత ప్రభుత్వం లో ప్రతీ సభ కు చేతిలో బైబిల్ తో, నా కుటుంబం క్రైస్తవ కుటుంబం నేను దళితుల మేనమామ అని చెప్పుకుంటూ తిరిగిన జగన్ రెడ్డి గారికి అప్పుడు గుర్తు రాలేదా అని అయన ఏద్దేవా చేశారు.భారత రాజ్యాంగం లో వాక్ స్వతంత్రం కి కూడా పరిధి ఉంటుందని అది దాటితే చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని రావణ్ కి కూడా అదే జరిగింది అని అయన తెలిపారు.దళిత క్రైస్తవులు రాజకీయాలకోసం కాకుండా కేంద్రం పై పోరాటానికి సిద్ధం అవ్వాలని సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని పిలుపునిచ్చారు.

# ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి జూలై 08 రిపబ్లిక్ న్యూస్** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక బస్టాండ్లోని వైయస్సార్ విగ్రహం వద్ద భారీ కేకు కట్ చేసి అందరికీ పంచ పెట్టారు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దీనితోపాటు మండల వ్యాప్తంగా గల వైఎస్ఆర్ విగ్రహాల వద్ద ఆయా పంచాయతీ నాయకుల కార్యకర్తల మధ్య అనేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి ,రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రుక్మిణమ్మ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ , మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ,భరత్ వరుణ్ పవన్ రాయల్, టింకు నాయకులు జంగాలపల్లి రమణ షంషీర్ రంగన్న మంజునాథ యశోద శ్రీరామ్ , పాల గంగిరెడ్డి, హరిబాబు, నారాయణరెడ్డి ,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026కు ఏర్పాట్లు

**23, 24 తేదీల్లో మండల స్థాయి పోటీలు**

**ప్రధానోపాధ్యాయుడు ఎం. విశ్వనాథ్**



**అనంతపురం రూరల్, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా అనంతపురం రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 23, 24 తేదీల్లో చియ్యేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ పోటీలకు ఎంపీడీవో దివాకర్, ఎంఈవోలు వెంకటస్వామి, సరిత ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ విద్యార్థులకు క్రీడా పోటీలు**

పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించనున్నారు. అథ్లెటిక్స్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్ల పరుగులతో పాటు ఇతర విభాగాల్లో కూడా పోటీలు నిర్వహించనున్నారు.మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని అధికారులు తెలిపారు. అనంతరం ఆగస్టులో జరిగే స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 1-1-2013 తర్వాత జన్మించి, 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ యాజమాన్యాల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా చియ్యేడు జడ్పీ ఉన్నత పాఠశాల గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుడు ఎం. విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను పోటీలకు పంపించాలన్నారు. అందులో భాగంగా ఈ క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ ,అనంతపురం రూరల్ మండలం కోఆర్డినేటర్ వేణుగోపాల్ పిడి పిలుపునిచ్చారు.

# ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థినిలు



**చౌడేపల్లి ప్రతినిధి జూలై 08 రిపబ్లిక్ న్యూస్**

ఇటీవల నిర్వహించిన డైట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు సి ఉమా శంకర్ రెడ్డి తెలిపారు. డైట్లో కల్పన 163 ర్యాంకు , లలిత 449, సమీరా 536, స్వప్న 713 ,ప్రసన్న 1419, రుక్సార్ 1458, భానుశ్రీ 2213 ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ ఎంట్రన్స్ లో లలిత,సంధ్య, తరుణ లు ప్రతిభను కనబరిచారు.అధ్యాపకుల సూచనలు, సలహాలు పాటించి సెలవులు వృథా చేయకుండా ప్రవేశ పరీక్షలు రాసి అందులో విజయం సాధించి వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకున్న ఈ విద్యార్థులకు విజయాభినందనలు కళాశాల ప్రిన్సిపాల్ ఉమా శంకర్ రెడ్డి తెలియజేశారు. వీరి విజయానికి కృషి చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమర్నాథ్ రెడ్డి, రమణప్ప , సుదర్శన్ , సోమశేఖర్ , రాజన్న ,విజయలక్ష్మి కృషి అమోఘమని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ బాలికల కళాశాలలో ఉపాధ్యాయులు అంకుటిత దీక్షతో పనిచేస్తూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు.

# యువత దురఅలవాట్లకు దూరంగా ఉండాలి.

## ఎస్ ఐ సుజన్ కుమార్.





**రైల్వే కోడూరు జూలై 8 రిపబ్లిక్ న్యూస్.**

మత్తు పదార్థాలకు లోనై యువత పెడ త్రోవ పడుతోందని దురఅలవాట్లకు యువత దూరంగా ఉండాలని ఓబులవారిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు, ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు పంచాయతీ అయ్యలరాజుపల్లి కనెక్టివిటీ రోడ్డు ఆనుకుని ఉన్న శ్రీవాణి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాలు సోషల్ మీడియా పై అవగాహన సదస్సు జరిగిన. ఈ సదస్సుకు ఓబులవారిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

సమాజం లో యువత ఎలాంటి చెడు పోకడలకు పోతుందో, వాటినుండి ఎలా జాగ్రత్త గా మసలుకోవా లో, వాటికి యువత ఎంత దూరంగా ఉంటే సమాజంలోఅంత మంచి గుర్తింపు తెచ్చు కుంటారని సబ్ ఇన్స్పెక్టర్ అన్నారు

అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన జరుగుతున్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని తద్వారా చర్యలు తీసుకుని అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా నిరోధించగలుగుతామని, యువత సమాజంలో మంచి నడవడికతో ముందుకు సాగాలని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు, మీరందరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాఠశాలకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు అంతకుముందు శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ సత్యకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ కు స్వాగతం పలికి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి సుజాత పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంత్రితో చేనేత సంఘ పాలకవర్గం మర్యాదపూర్వక భేటీ



**అందోల్ ప్రతినిధి జులై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** జోగిపేట చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి నూతన పాలకవర్గ సభ్యులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు అందించారు. చేనేత కార్మికులు, వారి కుటుంబాల అభ్యున్నతికి కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సంఘంలో అందరికీ న్యాయం జరిగే విధంగా పాలన సాగించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని స్పష్టం చేశారు. కార్మికులందరితో త్వరలోనే సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవాలని, అందరి సలహాలు తీసుకున్న అనంతరం ముందడుగు వేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహానేతకు 'అనంత' జోహార్లు

**వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు**

**రాయలసీమకు కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలవే**

**జగన్ నాయకత్వంలో వైఎస్ ఆశయాలు కొనసాగిస్తాం**

**అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**





**అనంతపురం ప్రతినిధి, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ముందుగా నగరంలోని వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైసీపీ ఇంటెలెక్చువల్ విభాగం నాయకుడు కట్టుబడి తానీషా రూపొందించిన 'జననేత' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేశారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని గైనిక్ వార్డులో గర్భిణులు, బాలింతలకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో రంగస్వామినగర్‌లో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో బుద్ధిమాంద్య పిల్లలకు అన్నదానం నిర్వహించారు.

**భౌతికంగా లేకున్నా ప్రజల గుండెల్లో పదిలం**

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 1996లో తాను ఎంపీగా ఉన్న సమయంలో వైఎస్ఆర్ కూడా ఎంపీగా ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా అభివృద్ధి విషయంలో విలువైన సూచనలు చేసేవారన్నారు. 2004లో సీఎం అయ్యాక అనంతపురం జిల్లా అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని చెప్పారు. కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు నేడు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ఆర్ చలవేనని అన్నారు. జలయజ్ఞం ద్వారా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో నార్త్ కెనాల్ స్థిరీకరణ, పెండేకల్లు, చాగల్లు, యాడికి కెనాల్ వైఎస్ ఘనతేనని తెలిపారు. అనంతపురంలో ఆర్ట్స్ కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేశారని, జేఎన్‌టీయూ--ఎకు స్వయంప్రతిపత్తి తెచ్చిన ఘనత వైఎస్ఆర్‌దని తెలిపారు. అత్యంత వెనుకబడిన మడకశిరలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నెలకొల్పారని అన్నారు. అదేవిధంగా అనంతపురం నగరానికి తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ధర్మవరం, కదిరి, రాయదుర్గం, గుంతకల్లులో తాగునీటి పథకాలు అందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని తెలిపారు. శ్రీరామిరెడ్డి పథకం ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర, హిందూపురం ప్రాంతాలకు తాగునీరు అందించారని తెలిపారు. రాజకీయాలు, కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్‌కే దక్కుతుందని చెప్పారు. తండ్రి అడుగుజాడల్లోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయాణం కొనసాగుతోందని.. ఐదేళ్ల పాలన ప్రజారంజకంగా సాగిందని తెలిపారు. వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

**దేశానికే రోల్‌మోడల్‌గా సంక్షేమ పథకాలు**

పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో సీఎం అయ్యాక పేదల పక్షపాతిగా పరిపాలన సాగించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ అంటే ఒక నమ్మకం.. ఒక భరోసా అని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాజశేఖరరెడ్డికే దక్కుతుందని తెలిపారు. పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.



# ఎమ్మార్వో జన్మదిన వేడుకలు: కాంగ్రెస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** చింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చం అందజేసి, ఎమ్మార్వో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంటల భీమా రైతుకు ధీమా




**చౌడేపల్లి ప్రతినిధి జూలై 08 రిపబ్లిక్ న్యూస్**

పంటల భీమా రైతుకు భీమా వంటిదని పుంగనూరు వ్యవసాయ సంచాలకులు శివకుమార్ అన్నారు బుధవారం ఆయన స్థానిక ఆర్ఎస్కే కార్యాలయంలో రైతుల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ పుంగనూరు డివిజన్ పరిధిలోని మండలాలైన పుంగనూరు చౌడేపల్లి సోమల సదుం రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద వేరుశనగ టమోటా పంటలకు 15 జూలై 2026 వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద కంది రాగి పంటలకు 31 జులై 2026 వరకు వరికి 15 ఆగస్టు 2026 వరకు పంటల బీమా ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు వేరుశనగ పంటకు ఎకరా భీమా రూ 28 వేలు రైతు చెల్లించాల్సింది కేవలం ఎకరాకు రూ 560లు అన్నారు అదేవిధంగా తక్కిన పంటలకు అవసరమైన ప్రీమియంను సంబంధిత ఆర్ఎస్కే కార్యాలయం వద్ద తెలుసుకుని చెల్లించాలని ఆయన కోరారు అదేవిధంగా చౌడేపల్లి పుంగనూరు ఆర్ఎస్కే ఇన్చార్జిల సమావేశం నిర్వహించి అన్ని పంటలను ఈ పంట డి సి ఎస్ క్రాప్ బుకింగ్ కింద నమోదు చేయాలని ఆదేశించారు రైతులందరూ పంటల బీమా పథకాలలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి-నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజగి నందయ్య



**జగిత్యాల జిల్లా జూలై,08 ( రిపబ్లిక్ న్యూస్)**
ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళు లు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు ,సీనియర్ నాయకులు బండ శంకర్, మన్సూర్ ,ఎఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి ,సమిండ్ల శ్రీనివాస్, చాంద్ పాషా,జిల్లా యూత్ అధ్యక్షులు భీరం రాజేష్ ,బొలిశెట్టి గంగారెడ్డి,కట్ట రాజేందర్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, పాక్స్ చైర్మెన్ నరసింహ రెడ్డి, బీర్పూర్ మండల అధ్యక్షులు నారపాక రమేష్, శేఖర్ రెడ్డి,సాయి,దయల శరత్,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,పట్టణ ,మండల నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు



**రాయికల్ మండలం జూలై,08( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బెక్కం తిరుపతి, ఐఈఆర్పి పెద్దోల్ల సృజన, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్ దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఐఈఆర్ పి సృజన మాట్లాడుతూ , ప్రతి బుధవారం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు

# జగిత్యాల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**జగిత్యాల జిల్లా జూలై 08( రిపబ్లిక్ న్యూస్)**
సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో వ్యాధుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని జగిత్యాల్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఇంటింటా సర్వేలు, ఫీవర్ సర్వేలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.
ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉండే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
“మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే జ్వరం రాదు“ అనే సందేశం ప్రతి ఇంటికి చేరేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ స్థాయి వాస్తవ పరిస్థితులనే నివేదికల రూపంలో అందించాలని, అనవసరంగా తప్పుడు నివేదికలు సమర్పించడం సరికాదని స్పష్టం చేశారు. దోమలు ఎంతో తోరగా వ్యాప్తి చెందుతాయి.. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా కార్యాచరణ ఉండాలని అన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహించాలని, ఇక పై డ్రై డే కార్యక్రమాలను కేవలం శుక్రవారం మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో నిర్వహించేలా చర్యలు



చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటిలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, ఖాళీ సీసాలు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి లార్వా పెరిగే ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు స్వయంగా ఫీల్డ్‌లో పర్యటిస్తేనే ఇటువంటి ప్రదేశాలను గుర్తించగలమన్నారు.
గ్రామంలో లేదా పట్టణంలో ఒక్క ఇల్లు, ఒక్క ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినా అక్కడి నుంచే సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. లి ప్రతిరోజూ కనీసం 30 శాతం గృహాలను కవర్ చేస్తూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.
జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, మెడికల్ కిట్లు, పరీక్షా సామగ్రి తగినంత నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
గ్రామాలు, పట్టణాల్లో వీధి ఆహార విక్రేతలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి వ్యాపార ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, నీరు నిల్వ లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు సమర్పించే నివేదికలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు వ్యత్యాసం ఉండకూడదని, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని సూచించారు.
ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణ చర్యలపై గ్రామాలు, పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు.
కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అనుమానితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించాలని ఆదేశించారు.
డ్రై డే కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని, ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫాగింగ్ మిషన్లు, ఆయిల్ బాల్స్, యాంటీ లార్వా స్ప్రేలు తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు.
అన్ని శాఖల ఫీల్డ్ సిబ్బంది ఒకే బృందంగా పనిచేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.
సమావేశంలో వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఇప్పటివరకు రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, వాటికి అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు.
రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి యాంటీ మలేరియా, యాంటీ డెంగ్యూ స్ప్రేలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఫీవర్ సర్వేల్లో ఇప్పటివరకు ఎవరికీ జ్వర లక్షణాలు గుర్తించలేదని, శానిటేషన్ కమిటీల ద్వారా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్ , డిపిఓ మధుసూదన్, ఎం.పి.డి.ఓ.లు, వైద్య అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు

### -డ్రై డే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల జిల్లా జూలై,08 ( రిపబ్లిక్ న్యూస్ )**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.
బుధవారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ, డ్రై డే కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు వార్డుల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ
జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలంటే ప్రతి ఇంటిని పరిశీలించడం అత్యంత అవసరమన్నారు.
ఇళ్లలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు వంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు.



దోమల లార్వా పెరిగే ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేలు, ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు.
ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీవర్ సర్వేలను నిరంతరం కొనసాగిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులనే నివేదికలుగా సమర్పించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.
ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని, “మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం సీజనల్ వ్యాధులను దూరం చేద్దాం“ అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు, మైకింగ్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.
అలాగే వీధి ఆహార విక్రేతల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రి తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.
ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ డీఎమ్ & హెచ్ ఓ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ నాయకుని సంతాప సభ




**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ సినియర్ నాయకులు నాగులపలి గ్రామస్థుడు కీ.శె.శాంతకుమార్ సంతాప సభ తెదీ.11.7.2026 శనివారం రొజున ఉదయం 11: గంటలకు.నర్సాపూర్ పట్టణంలో అమ్మ హాస్పిటల్ వెనుక బహుజన్ సమాజ్ పార్టి ఆఫిస్ లొ ఈ కార్యక్రమం నర్సాపూర్ బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నది కాబట్టి నర్సాపూర్ నలుమూలల నుండి మరియు మెదక్ జిల్లా నుండి కుల సంఘాలు యువజన సంఘాలు ప్రజాసంఘాలు బిసి. మైనార్టీ నాయకులు అందరూ అజరయి ఈ కార్య క్రమం విజయవంతం చెయవలసిందిగా కొరుకుంటునం దీని నిర్వహించే వారు బహుజన్ సముజ్ పార్టీ నర్సాపూర్ నాయకులు

## బహుజన్ సమాజ్ పార్టీ మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లా పార్లమెంటు సమీక్షా సమావేశం బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు గౌరవనీయులు కుమారి బెంజి మాయావతి గారి ఆదేశాల మేరకు సెంట్రల్ చీఫ్ కోఆర్డినేటర్ అత్తర్ సింగ్ గారి సూచనలతో మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ అన్నగారి సూచనలతో జోన్ 3 ఇంచార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడబట్ల ఈశ్వర్ అన్నా ఆదేశాలతో...ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం కావడం జరిగింది. తేదీ 11-07-2026 శనివారం రోజున జరుగు మెదక్ పార్లమెంట్ బిఎస్పి పార్టీ సమీక్షా సమావేశం గురించి చర్చించడం జరిగింది.. ఈ సమావేశం లో పార్లమెంట్ ఇంచార్జి పీపడ్ పల్లి మోహన్ జిల్లా అధ్యక్షులు ఎర్ర శంకర్ జిల్లా ట్రెజరర్ వై.ఆనంద్ కుమార్. జిల్లా సెక్రెటరీ జలగం.ఆశిష్. జిల్లా ఈసీ మెంబర్ జెండాకాడి.సంధప్ గౌడ్. మెదక్ అసెంబ్లీ అధ్యక్షులు గొల్లపల్లి.సాయ గౌడ్. ఉపాధ్యక్షులు కొమ్ము భాస్కర్. నాయకులు పెగడ.సంసన్ సంగం.సుదీప్ కార్యకర్తలు తో తదితరులు పాల్గొన్నారు

# జోగిపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ బి ఎల్ ఏ పార్టీ సభ్యత్వం పైన అవగాహన కార్యక్రమం







**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ మండలం జోగిపేటలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు శ్రీ టి హరీష్ రావు గారు మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి అధ్వర్యంలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ బి ఎల్ ఏ లకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్, బాల మల్లు, పట్నం మాణిక్యం మాజీ ఏ ఎం సీ చైర్మన్లు పి నారాయణ ముదిరాజ్, పల్లె సంజీవయ్య, కమోరొద్దిన్, చేవెళ్ల విఠల్, మాజీ ఎంపిపి లు రామ గౌడ్, జే. బాలయ్య, చంద్రయ్య, గౌడి గామ శైలజ, మాజీ జెడ్పీటీసీ లు పైతర మీనాక్షి సాయి కుమార్, కాశీనాథ్ బి ఆర్ ఎస్ నాయకులు లింగా గౌడ్ చాపల వెంకటేశం, పట్లూరీ శివ శేఖర్, వీరా రెడ్డి, మాచర్ల విజయ్ కుమార్, నాగరత్నం గౌడ్, వీరప్ప, సుంకె రమేష్, నర్సింలు, దాసరి దుర్గయ్య, కరుణాకర్, రఫిక్, ఇమ్రాన్ ఖాన్ భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## జోగిపేటలో మహానేత దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 8 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**జోగిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ప్రజాసేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# టెట్ సిలబస్‌లో హేతుబద్ధ మార్పులు చేయాలి...

### ------విరామ సమయంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ-హిందీ ఉపాధ్యాయుల వినతి...

**రాయికల్ మండలం జులై,08 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రస్తుతం అమలులో ఉన్న టెట్ సిలబస్‌లో హేతుబద్ధమైన మార్పులు చేసి, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుకే అధిక ప్రాధాన్యం కల్పించాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ, శిక్షణలో ఉన్న హిందీ ఉపాధ్యాయులు బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. అలాగే టెట్ ఉత్తీర్ణత మార్కులను అన్ని వర్గాల ఉపాధ్యాయులకు 50 కి తగ్గించి, 2028 గడువుకు ముందే ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీక్లీ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమైన జిల్లా స్థాయి హిందీ ఉపాధ్యాయుల మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో విరామ సమయంలో ఈ అంశంపై ఉపాధ్యాయులు చర్చించారు. ప్రస్తుతం తెలుగు, హిందీ ఉపాధ్యాయులకు నిర్వహించే టెట్‌లో 150 మార్కుల్లో కేవలం 30 మార్కులు మాత్రమే తెలుగు, హిందీ సబ్జెక్టుకు కేటాయించి, సంబంధం లేని సోషల్ స్టడీస్‌కు 60 మార్కులు కేటాయించడం పూర్తిగా అశాస్త్రీయమని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టు



ఆధారంగానే టెట్ సిలబస్ రూపొందించాలని, సంబంధం లేని సబ్జెక్టులతో పరీక్ష నిర్వహించడం వల్ల అనుభవజ్ఞులైన ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల టెట్‌లో 90 మార్కులు (60 శాతం) సంబంధిత సబ్జెక్టుకు, మిగిలిన 60 మార్కులు విద్యాశాస్త్రం, సాధారణ బోధనా నైపుణ్యాలు వంటి అంశాలకు కేటాయించేలా సిలబస్‌ను సవరించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం అమలులో ఉన్న అధిక ఉత్తీర్ణత మార్కులు సీనియర్ ఉపాధ్యాయులకు భారంగా మారాయని, దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఇన్-సర్వీస్ టీచర్ల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అన్ని వర్గాల ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత మార్కులను 50 కి తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏడాదికి రెండు టెట్ పరీక్షలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం స్వాగతించదగ్గదేనని, అయితే పరీక్షల సంఖ్య పెంచడం మాత్రమే సరిపోదని అన్నారు. సిలబస్‌లో హేతుబద్ధమైన మార్పులు చేసి, ఉత్తీర్ణత మార్కులను తగ్గించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దుచేయాలి వీలుకానట్లయితే ఆఫ్ లైన్ టెట్ నిర్వహించినప్పుడే వేలాది మంది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు నిజమైన భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. 2028 గడువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని అవసరమైన జీవో జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో వంగపల్లి సంపత్ కుమార్, కస్తూరి శ్రీధర్, శ్రీనివాస్, గంగాధర్, కిషోర్, దండె రాజేందర్, శంకర్, రమేష్, గోవింద్ నాయక్, పరమేశ్వర్, గోవర్దన్, నాగరాజు, శరత్ చంద్ర, యండి ఇక్బాల్, జయేందర్, శేఖర్, ప్రభాకర్, స్వప్న, సుజాత, సుల్తానా, సుజాత, లక్ష్మి, సరస్వతి, పద్మావతి, క్రిష్ణవేని, గీతారాణి, సరిత, శారద, హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**- జూలై 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలులి**

**. జూలై 11వ తేదీ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు చెస్ ఎంపిక పోటీలు**

**. రాష్ట్రస్థాయి చెస్ పోటీల కరపత్రాలు విడుదల చేసిన నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల జూలై 8 (రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈనెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్, నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రస్థాయి పోటీల కరపత్రాలు విడుదల చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న సీనియర్ చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని తెలిపారు.

ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఏటా ఒక రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తున్నామని, నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలలో, ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలు 9010451585 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కింద 23 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

**గత సెప్టెంబర్ నుంచి 100 మందికి ఉపాధి కల్పించిన జిల్లా యంత్రాంగం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)** ఉద్యోగంలో ఉన్న తల్లిదండ్రులను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, కారుణ్య నియామకాల కింద 23 మంది అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అందజేశారు.కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని 14 ప్రభుత్వ శాఖలకు చెందిన 23 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది సెప్టెంబర్‌లో కర్నూలు జిల్లాలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 100 మంది అర్హులైన వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.

ఆఫీస్ సబార్డినేట్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితర పోస్టులకు నియామకాలు చేపట్టామని పేర్కొన్న ఆమె, నియామకాల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ సీనియారిటీ జాబితా, రోస్టర్ విధానం, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎంపికలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మరో 20 మంది అర్హులైన అభ్యర్థులకు కూడా త్వరలో నియామకాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ విడతలో రెవెన్యూ శాఖలో 4 మంది, ట్రెజరీ శాఖలో 1, మైన్స్ అండ్ జియాలజీ శాఖలో 1, ఎస్ఆర్బీసీ నంద్యాల విభాగంలో 2, గ్రామీణ నీటి సరఫరా శాఖలో 3, దేవాదాయ శాఖలో 2, ప్రజారోగ్య శాఖలో 1, కార్మిక శాఖలో 2, వ్యవసాయ శాఖలో 1, అటవీ శాఖలో 2, ఏపీ జీఎల్ఐలో 1, డోన్ ఐటీఐలో 1, స్టేట్ ఆడిట్ శాఖలో 1 మంది నియామక పత్రాలు అందుకున్నారు.నియామకం పొందిన వారిలో 21 మందికి ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు, ఒకరికి వాచ్‌మన్, మరొకరికి స్వీపర్‌గా ఉద్యోగాలు కల్పించారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కార్యాలయ పరిపాలన అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిశ్రమ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)** రైతులు మిశ్రమ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా ఆర్ఎస్కే (రైతు సేవా కేంద్రం) సిబ్బంది పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు.

ఆస్పరి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాలు-1, 2లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి మిశ్రమ పంటల సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న సాగుభూమి వివరాలు, ఒకే పంట సాగు చేసిన ఎకరాలు, మిశ్రమ పంటల సాగు చేసిన విస్తీర్ణంపై సమాచారం సేకరించారు.

వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు సరైన సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు. పంటల ఎంపిక, సాగు పద్ధతులు, నీటి వినియోగం వంటి అంశాలపై రైతులకు మార్గనిర్దేశం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే యూరియా, వేరుశనగ, కంది విత్తనాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతులతో మాట్లాడిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది సేవలు సక్రమంగా అందిస్తున్నారా అని ఆరా తీశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది మిశ్రమ పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. ఒకే పంట సాగు చేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం వంటి పరిస్థితుల్లో తీవ్ర నష్టాలు సంభవించే అవకాశం ఉందని, మిశ్రమ పంటల సాగు ద్వారా ఒక పంట నష్టపోయినా మరో పంట రైతులకు ఆదాయాన్ని అందిస్తుందని వివరించారు.

సచివాలయం-2లో అంగవైకల్యంతో బాధపడుతున్న బాలుడికి పెన్షన్ ప్రతిపాదనలు పంపించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్లు అందిస్తున్న సేవలపై సమాచారం తెలుసుకున్నారు. సదరం సర్టిఫికెట్ పొందేందుకు ముందుగా సచివాలయంలో స్లాట్ బుక్ చేసుకుని, ఆసుపత్రిలో పరీక్షలకు హాజరుకావాలని ప్రజలకు సూచించారు.బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించిన కలెక్టర్, ఆడపిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులు రాత్రి పాఠశాలల్లో చేరి అక్షరాస్యులుగా మారాలని సూచించారు.

ఈ సందర్భంగా రైతులు తమ ప్రాంతంలో జింకల సంచారం అధికంగా ఉండటంతో కంది, జొన్న తదితర పంటలు దెబ్బతింటున్నాయని, నీటి సమస్య కూడా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# సీఐ నరేంద్రరెడ్డికి ఘన సన్మానం

**జాతీయ అధ్యక్షుడు డా. మనవల ఆంజనేయులు**



**అనంతపురం / పెద్దవడుగూరు, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో సేవలు అందిస్తున్న పెద్దవడుగూరు సీఐ నరేంద్రరెడ్డిని అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంఘం వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు డా. మనవల ఆంజనేయులు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.సి. నాగరాజు మర్యాదపూర్వకంగా సీఐని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘం తరపున జ్ఞాపికగా డైరీని అందజేశారు.ఈ సందర్భంగా డా. మనవల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలకు చేరువగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులను ప్రోత్సహించడం తమ సంఘం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భరోసా కల్పించేలా పోలీసు శాఖ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.సీఐ నరేంద్రరెడ్డి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొని సీఐకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

**ఆస్పరి జెడ్పీ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**విద్యా ప్రమాణాలు, హాస్టల్ సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలన**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి విజయాలు సాధించాలని, అలాగే బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు.

ఆస్పరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి భవిష్యత్ లక్ష్యాలు, విద్యా ప్రగతి, పాఠశాల సౌకర్యాలపై ఆరా తీశారు.విద్యార్థులు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్, డాక్టర్, పోలీసు అధికారి, ఇంజనీర్, ఉపాధ్యాయుడు వంటి ఉన్నత పదవులను లక్ష్యంగా పెట్టుకొని కృషి చేయాలని ప్రోత్సహించారు. పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో శ్రమించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా బాల్యవివాహాల అంశాన్ని ప్రస్తావిస్తూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. కుటుంబ సభ్యులు, బంధువుల్లో కూడా బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు.

హాస్టల్‌లోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, తాగునీరు, పరిశుభ్రత, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించిన కలెక్టర్, మొబైల్ ఫోన్లను విద్యాభ్యాసం మరియు జ్ఞానార్జన కోసం మాత్రమే వినియోగించాలని హితవు పలికారు.

అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి కుటుంబానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, ఎంపీడీవో గీతవాణి, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, గ్రామీణ నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెచప్పుడు వైఎస్సార్‌కు ఘన నివాళి

**77వ జయంతి సందర్భంగా అన్నదాన సేవ -పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**






**అనంతపురం ప్రతినిధి, జూలై 08,(రిపబ్లిక్ న్యూస్):** పేద ప్రజల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.ముందుగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నాయకులు నివాళులర్పించారు. అనంతరం ఆయన అందజేసిన ప్రజా ప్రజాసంక్షేమ పాలనను స్మరించుకున్నారు. అనంతరం పేదలు, నిరుపేదలు, ప్రయాణికులకు అన్నదానం నిర్వహించి ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పాలన సాగించిన మహానేత వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, 108 అంబులెన్స్ వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనే పార్టీ లక్ష్యమని, పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ చూపిన మార్గంలోనే ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేదవతి, గాజులదిన్నె ప్రాజెక్టుల విస్తరణకు భూసేకరణ వేగవంతం చేయాలి: కలెక్టర్ డా. ఏ. సిరి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 8)** వేదవతి ప్రాజెక్టు, గాజులదిన్నె ప్రాజెక్టు విస్తరణ పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ రెండు ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో చర్చించారు.

వేదవతి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. నెలవారీ లక్ష్యాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. మొలగవల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం అక్టోబర్ నాటికి 1,600 ఎకరాల భూమి సేకరణ లక్ష్యంగా పెట్టుకుని ముందుగా పెగ్ మార్కింగ్ పూర్తి చేయాలని జలవనరుల శాఖ ఈఈ శైలేశ్వర్‌కు సూచించారు. అనంతరం ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి అవసరమైన చర్యలు సమాంతరంగా చేపట్టాలని ప్రత్యేక ఉప కలెక్టర్ రామసుబ్బయ్యకు ఆదేశాలు జారీ చేశారు.

గాజులదిన్నె ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన 111 ఎకరాల భూసేకరణ పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన పెగ్ మార్కింగ్, ప్రాథమిక నోటిఫికేషన్ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ప్రత్యేక ఉప కలెక్టర్ అనూరాధను ఆదేశించారు. దీనికి అనుబంధంగా కాంటూర్ సర్వేను కూడా చేపట్టాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ఈ రెండు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, ఆదోని సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com